యూపీఎస్ వర్సెస్ ఎన్‌పీఎస్



న్యూఢిల్లీ, ఆగస్టు 26: రిటైర్మెంట్ తర్వాత భరోసాతో కూడిన పెన్షన్ ఆదాయం రావాలంటూ ఆందోళన బాట పట్టిన ఓ వర్గం ప్రభుత్వ ఉద్యోగులను శాంతింపజేసేలా ఇటీవల కేంద్ర సర్కారు యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపీఎస్)ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఎవరైతే కొత్త పెన్షన్ స్కీం (ఎన్‌పీఎస్)లో ఉన్నారో వారికే దీన్ని ఎంచుకొనే సౌలభ్యం కల్పించారు. మరి నిపుణులేమంటున్నారు?

ఇదీ సంగతి..

యూపీఎస్‌లో గ్యారంటీడ్ ఇన్‌కమ్ ఆకట్టుకుంటున్నదని సెబీ నమోదిత ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్, లాడర్7 వెల్త్ పార్ట్‌నర్స్ సీఈవో సురేశ్ సదగోపన్ అంటున్నారు. చివరి 12 నెలలు పొందిన జీతంలోని బేసిక్ పే సగటులో 50 శాతాన్ని నెలనెలా పెన్షన్‌గా తీసుకోవచ్చని చెప్తున్నారు. కాబట్టి ఎన్‌పీఎస్ నుంచి యూపీఎస్‌కు మారడం లాభమేనని అభిప్రాయపడుతున్నారాయన. ఇక రిటైర్మెంట్ వయసు ఇంకా చాలాకాలం ఉన్నట్లైతే ఎన్‌పీఎస్‌లోనే ఉండాలని ఉద్యోగులకు వాల్యూ రిసెర్చ్ సీఈవో ధీరేంద్ర కుమార్ సలహా ఇస్తున్నారు. ఈక్విటీ మార్కెట్ రిటర్న్స్‌ను అందుకోవచ్చని సూచిస్తున్నారు.

పన్ను పోటు

ఎన్‌పీఎస్‌లో పోగైన సొమ్ములో రిటైర్మెంట్ సమయంలో ఒకేసారి పొందే 60 శాతం మొత్తాలకు పన్నుండదు. మిగతా 40 శాతం మొత్తాలు నెలనెలా పెన్షన్ రూపంలో వస్తాయి. అయితే వీటిపై మాత్రం సదరు ఉద్యోగికి వర్తించే ఐటీ స్లాబు ప్రకారం పన్నులు పడుతాయి. ఇక యూపీఎస్‌లో పన్నుల వర్తింపు గురించి కేంద్రం నుంచి ప్రకటన రావాల్సి ఉన్నది. వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి యూపీఎస్ అమల్లోకి రానున్నది. కనీసం 25 ఏండ్ల సర్వీస్ ఉంటే గ్యారంటీడ్ పెన్షన్ వస్తుంది.

నాస్కాం చైర్‌పర్సన్‌గా సింధు గంగాధరన్

న్యూఢిల్లీ, ఆగస్టు 26: ఐటీ ఇండస్ట్రీ బాడీ నాస్కాం చైర్‌పర్సన్‌గా సింధు గంగాధరన్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె శాప్ ల్యాబ్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత వారంలో రాజేశ్ నంబియర్ తన పదవికి రాజీనామా చేయడంతో ఈ స్థానాన్ని ఆమె భర్తీచేశారు. గ్లోబల్ ఇన్నోవేషన్ లీడర్‌గా భారత్ ఆవిర్భవించడంలో నాస్కాం కీలక పాత్ర పోషించింది..మన దేశం యొక్క బలమైన ఇంజినీరింగ్ ఆర్‌అండ్‌డీ సామర్థ్యాలు, వినూత్న సామర్థ్యం, విస్తృతమైన డిజిటల్ నిపుణులతో స్థిరమైన వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె అన్నారు.

పేటీఎం బాస్‌కు సెబీ షోకాజ్ నోటీసు

న్యూఢిల్లీ, ఆగస్టు 26: పేటీఎం బ్రాండ్‌తో ఆర్థిక సేవలు అందిస్తున్న వన్97 కమ్యూనికేషన్స్ ఎండీ, సీఈవో విజయ శేఖర్ శర్మకు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మార్చి 2024లో స్టాక్ ఆప్షన్ కింద షేర్ల కేటాయింపునకు సంబంధించి ఈ నోటీసులు జారీ చేసినట్లు సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. 2021-22 ఆర్థిక సంవత్సరానికిగాను ఎంప్లాయి స్టాక్ ఆప్షన్ కింద 2.1 కోట్ల షేర్లను శర్మకు కేటాయించినట్లు గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను విడుదల చేసిన వార్షిక నివేదికలో వెల్లడించింది.

మెడ్‌ప్లస్ నుంచి వార్బర్గ్ ఎగ్జిట్

హైదరాబాద్, ఆగస్టు 26: మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్‌లో తనకున్న మొత్తం వాటాను విక్రయించింది ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం వార్బర్గ్ పింకస్. 11.35 శాతం వాటాను ఒపెన్ మార్కెట్లో విక్రయించడంతో రూ.836 కోట్ల నిధులు సమకూరాయి. పూర్తిగా బ్లాక్ డీల్ ద్వారా జరిగిన ఈ 11.35 శాతానికి సమానమైన 1.35 కోట్ల ఈక్విటీ షేర్లను ఒక్కో షేరుకు రూ.616.48 చొప్పున విక్రయించింది. దీంట్లో సింగపూర్ గవర్నమెంట్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్లు 62.45 లక్షల షేర్లు లేదా 5.2 శాతం వాటాను కొనుగోలు చేశాయి.

వందే భారత్ మేడ్ ఇన్ తెలంగాణ

- కేసీఆర్ హయాంలో కోచ్ ఫ్యాక్టరీ
- కేంద్రం మొండిచేయి చూపినా ప్రైవేటుగా పరిశ్రమ ఏర్పాటు
- దేశీయ అవసరాలకే కాకుండా ఇతర దేశాలకూ ఎగుమతి
- మరో 1000 మందికి ఉద్యోగాలు

హైదరాబాద్, ఆగస్టు 26(నమస్తే తెలంగాణ): కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటులో కేంద్రం మొండిచేయి చూపినా.. ప్రైవేటు రంగంలో కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పి కేసీఆర్ సర్కారు కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసిరింది. కేంద్రం మాటతప్పినా తాము సొంతంగానే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసుకున్నామనే సందేశాన్ని ఇచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన ఈ ఫ్యాక్టరీ ఇప్పుడు కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తయారుచేస్తున్న వందేభారత్ రైళ్లకు కూడా అనేక కీలక భాగాలను సరఫరా చేస్తున్నది. ఇది నిజంగానే తెలంగాణ ప్రజలకు గర్వకారణమని పలువురు ప్రశంసిస్తున్నారు. పునర్విభజన చట్టం ప్రకారం కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాల్సి ఉన్నది. రాష్ట్రం ఏర్పాటై పదేండ్లు దాటినా ఇంతవరకు కేంద్రం ఈ హామీని నెరవేర్చలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సార్లు కేంద్రానికి విజ్ఞప్తులు చేసి చివరికి ప్రైవేటు రంగంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు అవసరమైన చర్యలు తీసుకున్నది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా కొండకల్‌లో ప్రభుత్వం మేధా సర్వో కోచ్ ఫ్యాక్టరీకి 100 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. రూ.805 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన ఈ కోచ్ ఫ్యాక్టరీలో 558 మందికి ప్రత్యక్షంగా, మరో 500 మందికి పరోక్షంగా ఉపాధి, ఉద్యోగాలు లభించాయి. గత ఏడాది జూన్‌లో అప్పటి సీఎం కేసీఆర్ ఈ ఫ్యాక్టరీని ప్రారంభించారు. స్విట్జర్లాండ్‌కు చెందిన స్టాడ్లర్ రైల్ భాగస్వామ్యంతో మేధా సర్వో డ్రైవ్స్ సంస్థ రైల్ బోగీలతోపాటు రోలింగ్ స్టాక్ కోచెస్, లోకోమోటివ్స్, వ్యాగన్స్, ట్రైన్ సెట్, మెట్రో రైళ్లు, మోనోరైళ్లు తదితర వాటిని తయారు చేస్తున్నది. ఇప్పటికే ఇండియన్ రైల్వేస్‌కు అవసరమైన బోగీలతోపాటు ఇతర పరికరాలను మేధా సర్వో సరఫరా చేస్తుండగా, సమీప భవిష్యత్తులో ఆసియా పసిఫిక్ దేశాలకు కూడా రైలు బోగీలు, రైలు పరికరాలను ఎగుమతి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నది. అంతేకాదు, ముంబాయి మోనో రైళ్లను కూడా ఇక్కడే తయారు చేయనున్నారు. తాజాగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందేభారత్ రైళ్లకు కూడా వివిధ ప్రధాన పరికరాలను మేధా సర్వో సరఫరా చేస్తుండటం విశేషం. వందేభారత్ రైళ్లకు అవసరమైన ప్రొపల్షన్, కంట్రోల్‌తోపాటు ఇతర పరికరాల సరఫరాకు సంబంధించి మేధా సర్వో డ్రైవ్స్ లిమిటెడ్ 2021లో రూ.2,211 కోట్ల కాంట్రాక్టును దక్కించుకున్నది. అంతేకాదు, ఫ్రాన్స్ చెందిన ఆల్‌స్టోమ్ సంస్థ భాగస్వామ్యంతో వందేభారత్‌కు అల్యూమినియమ్ బాడీలను కూడా తయారు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. మేధా సర్వో కార్యకలాపాలు రోజురోజుకూ పెరుగుతుండడంతో భవిష్యత్తులో మరో 1000 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం ఉన్నది.

మేధా విజయ ప్రయాణం గర్వకారణం: కేటీఆర్

వందేభారత్ రైళ్లకు అవసరమైన పరికరాలను మేధా సర్వో సరఫరా చేస్తుండడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. వందేభారత్ రైళ్ల తయారీలో మేధా సర్వో పరిశ్రమ కీలకంగా మారిందని తెలిపారు. మన రాష్ట్రానికి చెందిన మేధా కోచ్ ఫ్యాక్టరీ అద్భుతమైన ఇంజినీరింగ్ ప్రతిభతో విజయవంతంగా ప్రయాణం సాగించటం తనకెంతో గర్వంగా ఉన్నదని వెల్లడించారు. మేధా కోచ్ ఫ్యాక్టరీ నిర్వాహకులు, పరిశ్రమ బృందాన్ని అభినందించారు. కంపెనీ మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

నేడు టీ హబ్‌లో ఇన్వెస్టర్ కనెక్ట్

హైదరాబాద్ సిటీబ్యూరో, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ): టీ హబ్‌లో ఇన్వెస్టర్ కనెక్ట్ సదస్సును మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫెస్టివల్ సంస్థ చైర్మన్ జేఏ చౌదరి తెలిపారు. ఔత్సాహిక స్టార్టప్ వ్యవస్థాపకులను ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో ఉండి సరికొత్త ఆవిష్కరణలు చేసేందుకు వారిని ప్రోత్సహించడానికి పెట్టుబడుల పరంగా సహకారాన్ని అందించడానికి ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశంలోని ప్రముఖ వెంచర్ క్యాపిటలిస్టులైన కలారీ క్యాపిటల్, ఆర్కా మీడియా వర్క్స్, ఎంథిల్ వెంచర్స్, ఎండ్రియా పార్టనర్స్, సక్సీడ్ ఇన్నోవేషన్ ఫండ్, పేవ్‌స్టోన్, ఎన్‌టీటీ డాటా సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకాబోతున్నారు.

భెల్‌కు 11 వేల కోట్ల ఆర్డర్

నూఢిల్లీ, ఆగస్టు 26: ప్రభుత్వరంగ విద్యుత్ పరికరాల తయారీ సంస్థ భెల్ మరో భారీ ప్రాజెక్టును దక్కించుకున్నది. అదానీ పవర్ నిర్మించతలపెట్టిన మూడు థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి రూ.11 వేల కోట్ల విలువైన ఆర్డర్ లభించినట్లు కంపెనీ పేర్కొంది. ఇందుకు సంధించి అదానీ పవర్, తన సబ్సిడరీ సంస్థయైన మహాన్ ఎనర్జీ లిమిటెడ్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఈ ఆర్డర్‌లో భాగంగా బాయిలర్లు, టర్బైన్లు, జనరేటర్లను సరఫరా చేయాల్సి ఉంటుందని బీఎస్‌ఈకి సమాచారం అందించింది. ఒక్కో ప్రాజెక్టు 2X800 మెగావాట్ల సామర్థ్యంతో అడ్వాన్స్‌డ్ సూపర్‌క్రిటికల్ టెక్నాలజీతో నిర్మిస్తున్నది. రాజస్థాన్‌లో కవై ఫేజ్-2, కవై-ఫేజ్-3, మహాన్ ఫేజ్-3ని మధ్యప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతున్నది.

నియోజకవర్గానికో మహిళా పారిశ్రామికవాడ

- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 26(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని 67 వేల మంది స్వయం సహాయక బృందాల మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ మహిళల కోసం ప్రతి శాసన సభ నియోజకవర్గంలో ఒకటి చొప్పున 119 ప్రత్యేక పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్వయం సహాయక బృందాల ఉత్పత్తులు దేశవ్యాప్తంగా సరఫరా కావడంతో కొన్ని విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయన్నారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో మూడు వారాల శిక్షణ ముగించుకున్న ఈజిప్టు 'వాణిజ్య దౌత్య వేత్తల' బృందంతో సోమవారం మంత్రి శ్రీధర్ బాబు సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈజిప్టుతో వాణిజ్య సంబంధాలు మెరుగుపర్చుకునేందుకు తమ ప్రభుత్వం ఆసక్తితో ఉందన్నారు. ఔషధ ఎగుమతుల్లో రాష్ట్రం ప్రపంచంలోని అనేక దేశాలతో పోటీ పడే స్థాయికి చేరుకున్నదని, రాష్ట్రం మొత్తం ఎగుమతులు రూ.1,16,182 కోట్లు కాగా ఇందులో రూ.36,893 కోట్లు ఫార్మా ఎగుమతులేనని ఆయన తెలిపారు.

త్వరలో యూఎల్ఐ సేవలు

ప్రారంభించనున్న రిజర్వ్ బ్యాంక్ • మరింత సరళతరం కానున్న రుణ ప్రక్రియ

బెంగళూరు, ఆగస్టు 26: దేశ ఆర్థిక వ్యవస్థలో డిజిటలైజేషన్ విజయం తెచ్చిన ఉత్సాహంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరో సరికొత్త సేవలకు శ్రీకారం చుట్టబోతున్నది. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యూఎల్ఐ)ను అందుబాటులోకి తీసుకురానున్నది. ఇదో సులభతర రుణ సదుపాయ వేదిక. చిన్న, గ్రామీణ రుణగ్రహీతలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకొని దీన్ని ఆర్బీఐ తెస్తున్నది. నిజానికి గత ఏడాదే ఈ నయా టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌ను రెండు రాష్ట్రాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా పరిచయం చేయాలని చూస్తున్నారు. 'మేము ప్రారంభించాలనుకుంటున్న కొత్త వేదికను ఇప్పట్నుంచి యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్‌గా పిలుస్తాం. దీనిద్వారా బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల వంటి రుణదాతలకు విభిన్న డాటా సర్వీస్ ప్రొవైడర్ల నుంచి రుణగ్రహీతల సమ్మతితో వారికి సంబంధించిన అన్ని సాంకేతిక సమాచార వివరాలు అందుతాయి. ఆయా రాష్ట్రాల్లో ఉన్న భూ రికార్డుల వివరాలనూ అప్పులిచ్చేవారు తెలుసుకోవచ్చు' అని సోమవారం ఇక్కడ 'డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్' అంశంపై జరిగిన ఆర్బీఐ@90 గ్లోబల్ కాన్ఫరెన్స్‌కు హాజరైన ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. ఈ క్రమంలోనే భారతీయ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయాణంలో జన్‌ధన్-ఆధార్-మొబైల్ (జేఏఎం), యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ), యూఎల్ఐలను ఓ విప్లవాత్మక ముందడుగుగా దాస్ అభివర్ణించారు.

నిరంతరం పనిచేస్తాం

దేశ ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడానికి విధానాలు, వ్యవస్థల్ని రూపొందించేందుకు.. నూతన వేదికల ఆవిష్కరణకు ఆర్బీఐ నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని దాస్ స్పష్టం చేశారు. ఇక భారత్‌తో ఆయా దేశాల సమన్వయం, సర్దుబాట్లతో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) చెల్లుబాటు విస్తృతం కాగలదన్నారు. అలాగే గడిచిన దశాబ్ద కాలంలో దేశీయ బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సాంకేతిక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. డిజిటలైజేషన్‌తో బ్యాంకింగ్ లావాదేవీలు చాలా సులభమైపోయాయని చెప్పారు. రుణాల మంజూరు ప్రక్రియ కూడా సరళతరమైందన్నారు. అయితే వ్యక్తిగత సమాచార గోప్యతపట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని గవర్నర్ దాస్ అన్నారు.

యూఎల్ఐ గురించి..



రుణ మదింపు, ముఖ్యంగా చిన్న, గ్రామీణ రుణగ్రహీతలు రుణాలు పొందేటప్పుడు పట్టే సమయాన్ని యూఎల్ఐ బాగా తగ్గిస్తుందని ఈ సందర్భంగా దాస్ తెలియజేశారు. యూఎల్ఐ నిర్మాణం సాధారణ, ప్రామాణిక ఏపీఐలను పోలి ఉంటుందన్నారు. కాబట్టి డాక్యుమెంట్లు కూడా పెద్దగా అవసరం ఉండదని పేర్కొన్నారు. అంతేగాక వ్యవసాయ రుణగ్రహీతలతో పాటు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)ల రుణగ్రహీతలకూ లాభిస్తుందన్న ఆశాభావాన్ని దాస్ వ్యక్తం చేశారు. 'పైలట్ ప్రాజెక్ట్ నుంచి వచ్చిన ఫలితం ఆధారంగా యూఎల్ఐ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నాం. యూపీఐ మాదిరే యూఎల్ఐ కూడా ఆదరణ పొందుతుందన్న నమ్మకం ఉన్నది' అని దాస్ తెలిపారు. ఇదిలావుంటే 2016 ఏప్రిల్‌లో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ద్వారా యూపీఐ సేవలను దేశానికి పరిచయం చేశామన్న దాస్.. భారత్‌లో రిటైల్ డిజిటల్ పేమెంట్స్ వృద్ధిలో ఇది కీలకపాత్ర పోషించిందని చెప్పారు. కాగా, ఆర్బీఐ మార్గదర్శకంలో బ్యాంకులు ప్రమోట్ చేసినదే ఈ ఎన్‌పీసీఐ అన్న విషయం తెలిసిందే. బ్యాంకులు, నాన్-బ్యాంక్ థర్డ్ పార్టీ యాప్‌లు, క్యూఆర్ కోడ్‌ల వినియోగం.. ఇలా అన్నీ కలిసి యూపీఐకి ప్రజాదరణను తీసుకొచ్చాయి. భారత్‌లోనేగాక, ఆయా దేశాల్లోనూ యూపీఐ ప్రఖ్యాతిగాంచినట్టు దాస్ అన్నారు.



కుకుడ వాగు నుంచి చెలిమెల నుంచి నీరు తోడుకుంటున్న నాగుల్వాయి గ్రామస్తులు

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం నాగుల్వాయి గ్రామస్థులు తాగు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. బీఆర్ఎస్ సర్కారులో మిషన్ భగీరథ నీరివ్వగా, ప్రస్తుతం పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టకపోవడంతో గుక్కెడు నీటికీ తిప్పలు పడుతున్నారు. సైకిళ్లపై, కాలినడకన మూడు కిలోమీటర్ల దూరంలోని కుకుడ వాగుకు వెళ్లి చెలిమెల నీరు తెచ్చుకొంటున్నారు. పైపులైన్‌కు మరమ్మతులు చేసి భగీరథ నీటిని అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. - బెజ్జూర్

ట్రాక్టర్ టైరు పట్టుకుని వాగు దాటుతున్న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ఎలిశెట్టిపల్లి అదివాసీలు

టైర్ ఉంటేనే వాగు దాటేది

ఏటూరునాగారం, ఆగస్టు 26 : ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ఎలిశెట్టిపల్లి వాసులు జంపన్నవాగు దాటాలంటే ట్రాక్టర్ టైర్ (ట్యూబ్‌లో గాలి నింపి)ను పట్టాల్సిందే. గత నెల మొదటి వారంలో వర్షాలు కురవడంతో ఎలిశెట్టిపల్లి వాసుల రాకపోకల కోసం బోటు ఏర్పాటుచేశారు. ఆ తర్వాత వాగు తగ్గడంతో అధికారులు అక్కడ నుంచి బోటును తరలించారు. అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు నీరు చేరడంతో జంపన్నవాగు దాటి రావడానికి ఎలిశెట్టిపల్లి వాసులు ఇబ్బంది పడుతున్నారు. కొంతమంది తాడు కట్టిన ట్రాక్టర్ టైరును పట్టుకుంటే మరికొందరు దానిని లాగుతూ ఒడ్డుకు తీసుకొస్తున్నారు. అలాగే మరికొంత మంది ఈత కొట్టుకుంటూ వాగు దాటుతున్నారు. ఇలాంటి సాహసాలు ప్రమాదకరమని తెలిసినప్పటికీ అవసరాల రీత్యా తప్పడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు వెంటనే బోటు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని ఎలిశెట్టిపల్లి వాసులు కోరుతున్నారు.

చిన్నారిపై కుక్కల దాడి

పరిస్థితి విషమం.. సిద్దిపేట జిల్లాలో ఘటన

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఆగస్టు 26 : కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలైన ఘటన సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని బేగంపేట గ్రామంలో సోమవారం చోటుచేసుకున్నది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అన్నెమైన లాస్య, దేవేందర్ దంపతుల మూడేండ్ల కూతురు అనుషిత సోమవారం మధ్యాహ్నం ఇంటి బయట ఆడుకుంటున్నది. ఒక్కసారిగా కుక్కలు చిన్నారిపై దాడి చేసి తలపై తీవ్రంగా గాయపర్చాయి. వెంటనే చిన్నారిని భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు సిద్దిపేటకు రెఫర్ చేశారు. సిద్దిపేట ఏరియా దవాఖాన వైద్యులు మెరుగైన వైద్య చికిత్సల కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు పంపారు. చిన్నారికి మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

కవ్వాల్‌లో మళ్లీ పెద్దపులి సంచారం

అప్రమత్తమైన ఫారెస్ట్ ఆఫీసర్లు

హైదరాబాద్, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ) : కవ్వాల్ టైగర్ జోన్‌లో నాలుగు రోజుల నుంచి పెద్దపులి సంచరిస్తోందని ఫారెస్ట్ ఆఫీసర్లు వెల్లడించారు. జన్నారం రేంజ్ పరిధి గోండుగూడ బీట్‌తో పాటు అల్లీనగర్, దొంగపెల్లి అటవీ ప్రాంతాల్లో ఈ నెల 22న యానిమల్ ట్రాకర్స్‌తో అడుగులను గుర్తించి, మగపులిగా నిర్ధారించారు. 10 రోజుల క్రితం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని, గుండాల అడవుల్లో తిరిగిన పెద్దపులి ప్రస్తుతం కవ్వాల్ టైగర్ జోన్‌లో సంతరిస్తున్న పులి ఒక్కటేనని భావిస్తున్నారు. 2019లో కవ్వాల్ అడవుల్లో సంచరించిన పులి..అప్పటి నుంచి మళ్లీ రాలేదు. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి కాగజ్‌నగర్ కారిడార్ ద్వారా ఆసిఫాబాద్ అడవులవైపు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇన్నేండ్ల తర్వాత కవ్వాల్ టైగర్ జోన్‌లోని పులి రావడంతో ఆఫీసర్లు అప్రమత్తమయ్యారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)

PUB/0849

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

1. **NIT No: C/E.29/TRD/ SC/ 27/ 2024-2025, పని పేరు:** టెండరు నం. C/E.29/TRD/SC/ 27/ 2024-2025, తేది: 23-08-2024. SC డివిజన్‌లోని BPQ-KI సెక్షన్‌లో అండర్‌గ్రౌండ్ కేబుల్ క్రాసింగ్స్‌లోకి 33 KV ఓవర్‌హెడ్ పవర్ లైన్ క్రాసింగ్స్ కన్వర్షన్-(IRPSM ID: 11.05.36.23.3.54.007) **ప్రకటిత వ్యయం: రూ. 1,45,10,527, పూర్తి చేయు కాలం:** 5 నెలలు, **ముగింపు తేది:** 23-09-2024న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **http://ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర &బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీ చెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్

ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం.లు C/E.29/Elec/M/SC/13/SQ/OT/ 2024-2025 తేది: 24.08.2024

PUB/0850

దిగువ ఇవ్వబడిన పని కొరకు **16-09-2024న 15.00 గంటల** వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుతున్నారు.

1. **ఇ-టెండరు నం.** etender No. C/E.29/Elec/M/SC/13/SQ/OT/2024-25 etender No. E-M-SC-13-OT-2024-25. **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్-ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్- i) ఫిట్టింగ్స్ రీవైజ్డ్ స్కేల్ ఏర్పాటుతో సహా స్టాఫ్ క్వార్టర్స్ రీవైరింగ్, ii) DKJ, BDCR, SNF & BPA సెక్షన్స్ యొక్క స్టాఫ్ క్వార్టర్స్‌లో వేరందా ఎక్స్‌టెండెడ్ పోర్షన్‌లో లైటింగ్ అరేంజిమెంట్స్ ఏర్పాటు, iii) MDR- స్టాండర్డ్ టైప్ II క్వార్టర్స్‌తో పాత RB-I టైప్ క్వార్టర్స్ రీప్లేస్‌మెంట్. iv) MABD- క్వార్టర్స్ (టైప్ IV) నిర్మాణం-2 యూనిట్లు. v) KRA-వాటర్ సప్లై అరేంజిమెంట్స్‌కు మెరుగుదలలు. vi) KZJ: DEN/ సెంట్రల్ /SCs అధికార పరిధిలో KZJ కాలనీ & ఇతర మేజర్ కాలనీలలో వాటర్ సప్లై అరేంజిమెంట్స్‌కు మెరుగుదలలు- విద్యుత్ ఏర్పాట్లు. **టెండరు విలువ:** రూ. 2,07,04,089.78, **బయానా:** రూ. 2,53,500.00 **CTF:** రూ. 0.00, **పూర్తి చేయు కాలం:** 6 నెలలు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (మెయింటెనెన్స్), సికింద్రాబాద్

ఓపెన్ ఇ-టెండర్ నెం. NED/E.29/ TrD/Tender/10& 11/2024-25, తేది: 22.08.2024

PUB/ 0851

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు సీల్డ్